నేటి దినపత్రిక
సూర్య
గురువారం
8 ఫిబ్రవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# మైనార్టీల పక్షపాతి వైఎస్.జగన్



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న సయ్యద్ హజరత్ బాజీ షాహీద్ ఔలియా దర్గాలో రెండు కోట్ల వ్యయంతో రాష్ట్ర ఒక బోర్డు నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రహరీ గోడ ప్రారంభోత్సవానికి అంజాద్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పొన్నూరు నియోజకవర్గంలో మైనార్టీల అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్నారని, ఆయన చొరవతోనే రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని, ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావటం మిగతా 2లో

- గత ప్రభుత్వాలు మైనార్టీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి
- మైనార్టీల అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్న వైసీపీ ప్రభుత్వం
- నేను కూడా భాగస్వామ్యం కావటం సంతోషం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష



## రూ.2.86 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్

ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన 2

### ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



వివరాలు 2లో



### ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



## తాగునీరందించాలి

- తాగునీరు విషయంలో ప్రభుత్వం రాజీపడేది లేదు
- అన్ని గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లు బాగుచేయాలి
- నాణ్యమైన నీరు అందించేలా చర్యలు చేపట్టండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్

కృత్తివెన్ను, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ : తీర ప్రాంత ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించేలా కృషి చేస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు తెలిపారు. బుధవారం కలెక్టర్ కృత్తివెన్ను మండలంలోని తాగునీటి చెరువులను, 2

ఇంటర్ పరీక్షల నిర్వహణకు

## కట్టుదిట్టంగా ఏర్పాట్లు



- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలి
- వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు 2 లో

(మొదటిపేజీ తరువాయి)

## మైనార్టీల పక్షపాతి వైఎస్.జగన్

సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను పూర్తిగా నిర్ల క్ష్యం చేశాయని, క్యాబినెట్లో మైనార్టీ మంత్రి లేకుండా పరిపాలన కొనసా గించారని, మైనార్టీలకు రావలసిన వాటా వారి హక్కులను కూడా గత ప్రభుత్వం హరించిందని ఆయన అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి వారి పురో భివృద్ధిలో విశేషంగా కృషిచేసి తన ఘనత చాటుకుంటే ప్రస్తుత ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముం దుకు వేసి మైనార్టీల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన జగనన్న విదేశీ దీవెన వంటి గొప్ప పథకాలతో మైనార్టీ పిల్లలకు డాక్టర్లు గాను ఇంజ నీర్లుగాను ఉన్నత చదువులు చదువుకునే వారిగాను తీర్చిదిద్దారని అన్నారు. పొన్నూరు గడ్డ మాది అని గొప్పలు చెప్పుకునే గత పాలకులు 25 సంవత్స రాలుగా పొన్నూరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని 25 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ఐదేళ్లలో కిలారి వెంకట రోశయ్య చేసి చూపించారని గుంటూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక నిధులతో అత్యధిక అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేసిన ఘనత కిలారి వెంకట రోశయ్య కి దక్కు తుందని ఆయన అన్నారు. పొన్నూరు ఇంకా అభివృద్ధి చెందాలన్నా పొన్నూ రు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలన్నీ పురోభివృద్ధి సాధించాలన్న మళ్లీ తిరిగి కిలారి వెంకట రోశయ్యను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని నియోజకవర్గ ప్రజలు రోశయ్యకు అండగా నిలబడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నంబూరు సుభాని జడ్పిటిసి గొల్ల జ్యోతి ఎంపీపీ టి శ్రీనివాసరావు సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ ఉపాధ్యక్షులు షేక్ ఆరిఫ్ కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ ఎంపీటీసీలు పంచాయతీ వార్డు నెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి అవినాష్ రెడ్డి ఆలపాటి రాఘవ సుంకర కృష్ణారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రూ.2.86 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్..



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,86,389 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ( 2024)ను బుధవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ. 2,30,110 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ. 30,530 కోట్ల మూలధన వ్యయంతో పద్దును ప్రతిపాదించారు. రూ. 24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ. 55,817 కోట్ల ద్రవ్యలోటును అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 3.51 శాతం మేర ద్రవ్యలోటు, 1.56 శాతం రెవెన్యూ లోటు ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై నెలల వరకే ఆమోదం తీసుకుంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత కొత్తగా కొలువుదీరే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 2,05,352 కోట్లు రెవెన్యూ రాబడిని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. కేంద్ర పన్నుల ద్వారా రూ. 49,286 కోట్లు, రాష్ట్ర పన్నుల ద్వారా రూ. 1,09,538 కోట్లు వస్తుందని పేర్కొంది. పన్నేతర ఆదాయంగా రూ. 14,400 కోట్లు, గ్రాంట్ ఇన్‌ఎయిడ్ ద్వారా రూ. 32,127 కోట్లు వస్తుందని పేర్కొంది. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి పాత, మూస పద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంబించామని బడ్జెట్ ప్రసంగంలో మంత్రి బుగ్గన తెలిపారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టామన్నారు.

### ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డిల్లీరావు.. ఐజీఎంసీ స్టేడియం కాంప్లెక్స్ లోని వార్డు సచివాలయం-89ను ఆకస్మికంగా సందర్శించారు. వార్డు సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ముఖ్యంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఆరా తీశారు. ఇప్పటి వరకు జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న రిజిస్ట్రేషన్ల నివేదికలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారులకు సరైన సమాచారం అందించి.. రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ పి.మనోహర్, వీఆర్వో ఎం.త్రివేణిలకు స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలన్నారు.

# ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**

**అభివృద్ధి పథకాలపై సమీక్ష**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రెవెన్యూ, పంచాయితీ, మున్సిపల్, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తో కలసి పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, కుల గణన, జగనన్న పాలవెల్లువ తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాలు దాదాపు 1,40,000 రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉన్నాయన్నారు. రిజిస్ట్రేషన్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సాంకేతిక, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు సబ్ రిజిస్ట్రార్, సంబంధిత అదికారులను దృష్టికి తీసుకు వచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఆరోగ్యశ్రీ యాప్ ను లబ్దిదారుల స్మార్ట్ ఫోన్‌లో ఇన్స్టాల్ చేయించాలన్నారు. ఇప్పటి వరకు అందిన కార్డులను ఫిబ్రవరి 15 నాటికి పంపిణీ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ఈకేవైసీ చేయించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమంలో సర్వే, క్యాంపులలో వైద్య పరీక్షలు సక్రమంగా నిర్వహించాలన్నారు. కులగుణన సర్వేను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నిరంతరం సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న పాలవెల్లువ మూడవ విడత మండలాల్లో పాల సేకరణను ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలన్నారు. మండలాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా ప్రత్యేక అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి' సాంకేతిక సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించినందున రిజిస్ట్రేషన్లు వేగవంతంగా చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయాల్లో వార్డు అడ్మిన్ సెక్రటరీ, వార్డు రెవెన్యూ సెక్రటరీలతో, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులతో రిజిస్ట్రేషన్లు త్వరితగతిన జరిగేలా కమిషనర్లు, ఎంపీడీఓలు నిరంతరం పర్యవేక్షిస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఆర్డీఓ శ్రీఖర్, డిప్యూటి కలెక్టర్ (ట్రైని) కె స్వాతి, డీఆర్డీఎ హరిహరనాద్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, సీపీఓ శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన రావు, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ వనజా, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# తాగునీరందించాలి

(మొదటిపేజీ తరువాయి)



పంట కాలవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదన ఇంచార్జ్ ఉప్పాల రాము, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక మండలంలో నీటి సమస్యను తన దృష్టికి పలుమార్లు తీసుకొచ్చిన సందర్భంగా మండలంలో పర్యటించడం జరిగిందన్నారు. సీతనపల్లి వద్ద ఉన్న 50 ఎకరాల మెగా రక్షిత మంచినీటి పథకం చెరువును,పల్లిపాలెం తాగునీటి చెరువులను పరిశీలించారు. నీటి నిల్వలను ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉన్న మొత్తం తాగునీటి చెరువులు ఎంతవరకు నీరు నింపడం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తాగునీరు విషయంలో రాజీ పడటం లేదని, నాణ్యమైన తాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చాలా గ్రామాలలో ఫిల్టర్ బెడ్లు పాడైపోయి నాణ్యమైన నీరు సరఫరా కావడం లేదని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఫిల్టర్ బెడ్లు బాగు చేయడం జరుగుతుందన్నారు. ఫిల్టర్ బెడ్లు కాంట్రాక్ట్ తీసుకునేవారికి అందులో వాడే ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. త్వరితగతిన అన్ని గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లను బాగు చేసి ప్రజలందరికీ పరిశుభ్రమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మండలంలోనే తాగునీటి చెరువులను 70 శాతం మేర నీరు నింపడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పంట కాలువలు తూడు, గుర్రపుడెక్క, చెత్త చెదారాలతో నిండి ఉండటంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పెదన ఇంచార్జ్ ఉప్పాల రాము కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలవలో ఉన్న చెత్తాచెదారాలతోపాటు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని ఇప్పటికే తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకా మండలంలో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సావధానంగా విన్న కలెక్టర్ త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తొలుత ఉప్పాల రాము, హారిక దంపతులు కలెక్టర్ పి.రాజబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, తహసిల్దార్ సుందర్ సింగ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, అధికారులు సర్పంచ్ లు కొల్లాటి రాజు, ప్రదీప్, నాగార్జున, సుబ్రహ్మణ్యం, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ జాన్ రత్నం, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, నాయకులు పెదసింగు దావీదు,పులగం నర్సింహారావు, తమ్ము ఏడుకొండలు,పులగం రాము,మైల రమేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



**ఇంటర్ పరీక్షల నిర్వహణకు**

# కట్టుదిట్టంగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని.. అదే విధంగా జనరల్, వొకేషనల్ గ్రూపులకు సంబంధించి థియరీ పరీక్షలు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 99 కేంద్రాల్లో ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. 40,082 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 35,494 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 75,576 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి 99 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 29 మంది కస్టోడియన్ అధికారులను నియమించడం జరిగిందని.. 18 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు సంబంధించి అయిదేసి చొప్పున బృందాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని.. హాల్ టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా చూడాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ విషయంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ ఎస్.డిల్లీ రావు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) సీఎస్ఎస్ఎన్ రెడ్డి, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు, డా. ఆర్.బాలాజీ నాయక్, ఏపీఎస్ఆర్టీసీ ప్రతినిధి ఎంవై దానం, ఏఎస్పీవో ఎం.సత్యనారాయణ, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ ఎం.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లా & ఆర్డర్, డీసీపీగా కృష్ణకాంత్ పాటిల్ బాధ్యతలు



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : కర్నూలు ఎస్‌ఈబీలో అదనపు ఎస్పీగా పనిచేస్తూ సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా, లా & ఆర్డర్, డీసీపీగా కృష్ణకాంత్ పాటిల్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటాని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి క్రీడల ఇంచార్జ్‌గా ధనియాల



గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ : ఈ నెల 9నుండి 13వరకు విశాఖపట్నం లో జరగబోవు ఆడుదాం ఆంధ్రా క్రీడల ఇంచార్జ్ గా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, గన్నవరం నియోజక వర్గం ఇంచార్జ్ ధనియాల నాగరాజు ను నియమిస్తూ కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ పతాంజలి ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా నుండి 106 మంది క్రీడాకారులు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్ క్రీడాం శాలనుండి పాల్గొంటున్నారు. జాయింట్ కలెక్టర్ పతాంజలి ఆధ్వర్యంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి ఝాన్సీ లక్ష్మి క్రీడాకారుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి మచిలీపట్నం నుండి క్రీడాకా రులు విశాఖపట్నం బయలు దేరారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు కళ్యాణి, రమణ, అశోక్, ముకుందలు పోటీలకు ప్రతినిధులుగా బయలు దేరారు.

## విద్యుత్ ప్రమాదానికి గురై గాయపడిన బాలునికి దాసరి ఆర్థిక సాయం



పెడన, మేజర్ న్యూస్ : విద్యుత్ ప్రమాదానికి గురై తన కుడి చేతిని పోగొట్టుకుని తల్లిదండ్రులు లేక నిస్సహాయ స్థితిలో తన అవ్వం( నాయనమ్మ) వద్ద జీవం సాగిస్తున్న మండల పరిధి చేవేంద్ర గ్రామానికి చెందిన ఆడప చంద్రశేఖర్ 15 యువకునికి ఆర్థిక సహాయం అందించామని నియోజకవర్గ జనసేన నాయకులు ఆంధ్ర ఎన్నికల కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సత్యనారాయణ మంగళవారం రాత్రి చంద్రశేఖర్ నివాస గృహానికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని ప్రమాదానికి జరిగిన కారణాలు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు తన చేతిని కోల్పోయిన చంద్రశేఖరుకు ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇస్తూ పది వేల రూపాయలు నగదును ఆర్థిక సహాయం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అతనికి అతను కుటుంబానికి జనసేన పార్టీ తరఫున కూడా పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉచ వెంకయ్య,, ఉపాధ్యక్షులు చీరల నవీన్ కృష్ణ,, పెడన మండల కార్యదర్శి దాసరి నాని,, చెన్నూరు గ్రామ అధ్యక్షులు ఎర్రం శెట్టి దేవేంద్ర ప్రసాద్, వరుదు రాము,పులేటి దుర్గారావు, నల్లమోతు అశోక్ వరుదు సాయి, పెద్ద ఎత్తున చేవేంద్ర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే మన స్వేచ్ఛకు కారణం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలముతోనే ఈ రోజు మనం స్వేచ్ఛగా, స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పలువురు అన్నారు. ఆర్యవైశ్య కాలనీ సమీపంలోని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద గత కొంత కాలంగా ఆకతాయులు, మందుబాబులు, చెత్తచెదారం పడవేసి అపరిశుభ్రంగా చేయడంతో బుధవారం యలవర్తి ఆది ఆధ్వర్యంలో టాపీమేస్త్రిలు, ఆ ప్రాంత వాసులైన బచ్చు మురళీకృష్ణ, గాజుల సుబ్బయ్య, పులిగడ్డ లంకయ్యలు విగ్రహాలకు మరమత్తులు నిర్వహించి ఆ పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించి విగ్రహాలకు రంగులు దిద్దారు. విగ్రహాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత మన ప్రాంత ప్రజలపై ఉందని పోలీసు వారు కూడా చర్యలు తీసుకుని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు.

# ఎన్.సీ.సీ క్యాడెట్ టి.లక్ష్మీ దమయంతికి అభినందన సభ




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల యందు బి. టెక్ విద్యను అభ్యసిస్తూ ఎన్.సీ.సీ విభాగం తరపున రిపబ్లిక్ డే పరేడ్ కి ఎంపికై కర్తవ్య పథ్ లో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న టి. లక్ష్మి దమయంతి ని అభినందిస్తూ యూనివర్సిటీలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్.సీ.సీ విభాగపు అధికారి డాక్టర్ డిరామ శేఖర రెడ్డి మాట్లాడుతూ సుమారు 4 నెలల పాటు ఎన్.సీ.సీ క్యాంప్స్‌లో పాల్గొని అనేక మంది ఎన్.సీ.సీ క్యాడెట్స్ కంటే మెరుగ్గా క్రమశిక్షణతో, నాయకత్వ లక్షణాలలో అగ్రగామిగా వుండి రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న టి. లక్ష్మి దమయంతి కృష్ణా యూనివర్సిటీ కి గర్వ కారణం గా నిలిచిందన్నారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. విజయ కుమారి మాట్లాడుతూ మనసుంటే మార్గముంటుందని అనేక త్యాగాలు, నిరంతర కృషి క్రమశిక్షణ ప్రతి ఒక్కరిని ఉన్నత స్థానానికి చేరుస్తాయని తెలుపుతూ టి.లక్ష్మీ దమయంతి యొక్క విజయాన్ని ఉదహరించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి. వి. బ్రహ్మచారి మాట్లాడుతూ ఎన్.సీ.సీ విభాగంలో విద్యార్థులు చేరడం వలన క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అనేక మంది ఉన్నత స్థాయి అధికారులు ఎన్.సీ.సీ లో శిక్షణ పొందిన వారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా టి. లక్ష్మీ దమయంతి ని రిజిస్ట్రార్ అభినందించారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీ నుంచి ఒక విద్యార్థిని రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనడం ఆనందం గా ఉందని తెలిపారు. అనేక అడ్డంకులు ఎదుర్కొని రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న టి. లక్ష్మి దమయంతి అభినందనీయురాలన్నారు. త్వరలోనే ఎన్. సీ. సీ విభాగం నకు నూతన భవనం నిర్మించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న టి. లక్ష్మీ దమయంతి మాట్లాడుతూ అనేక కష్టాలకూ, త్యాగాలకు దక్కిన ఫలితమే రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనడం అని తెలిపారు. ఈ ఘనత సాధించుటకు నిరంతరం ప్రోత్సహించిన యూనివర్సిటీ ఎన్. సీ. సీ విభాగపు అధికారి డాక్టర్ డి. రామ శేఖర రెడ్డి కి టి. లక్ష్మి దమయంతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ ఉపకులపతి జి. జ్ఞాన మణి, రిజిస్ట్రార్ బ్రహ్మచారి, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. విజయ కుమారి, యూనివర్సిటీ ఎన్. సీ. సీ విభాగం అధికారి డాక్టర్ డి. రామశేఖర రెడ్డి తదితరులు విద్యార్థిని సన్మానించి ఐదు వేల నగదు బహుమతి ని అందచేశారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ రవి కిరణ్



నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాసన సభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావుని ఇటీవల నందిగామ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.రవి కిరణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఉమ్మడి కృష్ణాజిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ డివిజన్ ఏసీపీ డాక్టర్ బి.రవి కిరణ్ పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గంలోని పరిస్థితులపై.. శాంతి భద్రతలపై.. ఇతరత్రా అంశాలపై కొద్దిసేపు ముచ్చటించారు.ఇప్పటివరకు విజయవాడ సౌత్ డివిజన్ ఏసీపీ గా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకొని నందిగామ డివిజన్ కు బదిలీపై వచ్చిన డాక్టర్ బి.రవికిరణ్‌కి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన మసీదు ప్రారంభోత్సవం



విజయవాడ రూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం పరిధి జక్కంపూడి గ్రామ పంచాయతీ శివారు వైయస్సార్ కాలనీలో బుధవారం నూతనంగా నిర్మించిన మసీదును ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు, ముస్లిం మత పెద్దలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లపై ఉక్కుపాదం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఆశావర్కర్లు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో వారిపై పోలీసు వారు ఉక్కుపాదం మోపారు. బుధవారం ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సిఐ త్రినాథ్ పర్యవేక్షణలో ఎస్.ఐ రమేష్ పులిగడ్డ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్.టి.సి బస్సులను సైతం నిలుపుదల చేసి క్షుణంగా పరిశీలించి బస్సులను, ఆటోలను, వాహనాలను పంపుతున్నారు.

## దివ్యాంగుడు శ్రీనివాసరావుకు ట్రై సైకిల్ అందజేత



గుడివాడ, మేజర్ న్యూస్: గుడ్లవల్లేరు మండలం చిన్నగొన్నూరు గ్రామానికి చెందిన పేద దివ్యాంగుడు కోటప్రోలు శ్రీనివాసరావుకు గుడివాడ టీడీపీ ఇంఛార్జ్ వెనిగండ్ల రాము బుధవారం ట్రై సైకిల్ అం దచేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తనని గెలిపించడం ద్వారా వెనిగండ్ల ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని పేదలకు సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, కాకరాల సురేష్, జనసేన నాయకులు సాయన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన మదర్ థెరిస్సా విద్యార్థినిలు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : నెల్లూరులో ఈనెల నాల్గవ తేదీన జరిగిన సౌత్ ఇండియా కర్రసా ము ఛాంపియన్ షిప్ పోటీల్లో చల్లపల్లి మదర్ థెరిస్సా విద్యార్థినిలు జాతీయ స్థాయిలో పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ ఆంధ్రా గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్ తెలిపారు. క్యాడెట్ విభాగంలో సిహెచ్. సాత్విక రెండు బంగారు పతకాలు, కెవిఎస్. లాస్య శ్రీ బంగారు పతకం, రజత పతకం, సబ్ జూనియర్స్ విభాగంలో కెవిఎస్.లౌక్య శ్రీ బంగారు పతకం, కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థినిలను, కోచ్ కెవి.సుబ్బారావులను అభినందించారు.

## మండల బీజేపీ అధ్యక్షులుగా కిరణ్ బాబు



మొవ్వ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మొవ్వ మండల శాఖ అధ్యక్షులుగా కోసూరు గ్రామానికి చెందిన మదిరి కిరణ్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో కిరణ్ బాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండల బిజెపి అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు దగ్గుపాటి పురంధరేశ్వరి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తికొండ రాజాబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు సినిమా లెజెండరీ మెమోరియల్ అవార్డు అందుకున్న రత్నాకర్



తెనాలి, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన దర్శకుడు కనపర్తి రత్నాకర్ తెలుగు సినిమా లెజెండరీ మెమోరియల్ అవార్డు ను అందుకున్నా రు. నేస్తం ఫౌండేషన్, తెలుగు సినిమా వేదిక సంయుక్త అధ్వర్యంలో హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో మంగళవారం రాత్రి తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకలు ఘనం గా గా జరిగాయి. ఈ సందర్భంగా సినీ రంగంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి తెలుగు సినిమా లెజెండరీ మెమోరియల్ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అగ్ర నిర్మాత, భారతీయుడు, జెంటిల్మేన్ తదితర చిత్రాలను నిర్మించిన ఏఎం రత్నం పాల్గొన్నారు. రత్నాకర్ కు ఏ.ఎం రత్నం చేతులు మీదుగా అవార్డు ను అందించారు. నిర్వాహకులు జే.వి. మోహన గౌడ, పి. విజయేంద్ర వర్మ రత్నాకర్‌ను సత్కరించారు. అతిథులుగా హాస్యనటు లు బాబు మోహన్, చిట్టిబాబు, సీనియర్ కథానాయకి కవిత, నటి శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా బుధవారం రత్నాకర్ ను పట్టణ ప్రముఖులు, కళాకారులు అభినందించారు.

# పద్మ విభూషణ్ వెంకయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన గల్లా జయదేవ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత వెంకయ్య నాయుడుకి తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ బుధవారం శు భాకాంక్షలు. తెలిపారు. బుధవారం మాజీ ఉపరా ష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాసంలో తెదేపా ఎంపీలు శుభాకాంక్షలు తెలియచేసారు ,ఎంపీలు రామ్మోహన్ నాయుడు ,కనకమేడల రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. దేశ రాజకీయాలో సుదీర్ఘకా లంపాటు అందించిన సేవలకు గుర్తింపుగా పద్మవి భూషణ్ అవార్డును ప్రకటించటం సంతోషం కలిగించింది. సుదీర్ఘకాలం ప్రజా జీవితంలోనే ఉన్నా, ఎందరికో స్ఫూర్తిగా, ఆదర్శం గా నిలిచా రు. దృఢ సంకల్పం, తిరుగులేని క్రమశిక్షణతో విజయపథం వైపు బాటలు వేశారు, విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటూ వచ్చిన ఆయన, ఉపరాష్ట్రపతి పదవి వరకు ఎదిగారు,ఉపరాష్ట్రపతిగా పదవీకాలం ముగిసిన తర్వాత కూడా వెంకయ్య నాయు డు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రాజకీయా ల లో సైద్ధాంతిక విభేదాలే తప్ప వ్యక్తిగత విభే దాలు ఉండవని నమ్మే వెంకయ్య నాయుడు అన్ని పార్టీల నాయకులకు మిత్రుడిలా కనిపిస్తారు. పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం సమావేశం



మంగళగిరి మేజర్ న్యూస్ : ఎంటీఎంసి పరిధిలో ఎర్రబాలెం నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఆల శివాజీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ పాల్గొన్నారు. బీసీల హక్కులు,రాజ్యాధికారం సాధించడం కోసం బీసీ సంక్షేమ సంఘం ఎల్లవేళలా పనిచేస్తుందని తెలి పారు. ఇప్పటివరకు ఓటు బ్యాంకు గానే ఉన్న బీసీలు ఇకనుంచి చట్టసభలకు వెళ్లడానికి సిద్ధం కావాలని అన్నారు. బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీలంతా ఏకమై కృషి చేయాలని తద్వారా 60 శాతం పైగా ఉన్న బీసీలు తమ ప్రతినిధుల ద్వారా తమకు రావాల్సిన హక్కులను సాధించడం వీలవుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో బీసీ అభ్యర్థులను ఏ పార్టీ అయితే నిలబెడుతుందో ఆ పార్టీకి తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఎర్రబాలెంలో నివాసం ఉంటున్న బీసీ సంక్షేమ సంఘం కార్యకర్త మంద్రు జానకి అనారోగ్య పరిస్థితుల కారణంగా పడుతున్న ఇబ్బందిని గమనించి జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ యూత్ పదివేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, మహిళా అధ్యక్షురాలు మాదు నాగదుర్గ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు నల్లబోతు లక్ష్మయ్య, రూరల్ అధ్యక్షులు అలా సాంబయ్య, యువజన ఎర్రబాలెం మండల రూరల్ యువజన అధ్యక్షులు చొప్పవరపు గోపి, కార్యదర్శి నల్లబోతుల సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనుముల నరసింహారావు, ఉపాధ్యక్షులు జంజన వరప్రసాద్, గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మకుల విజయభాస్కర్, ఎర్రబాలెం మండల బీసీ నాయకులు నల్లబోతుల శ్రీనివాసరావు, రామకృష్ణ, మైలా శ్రీను, మాదు వెంకటేశ్వరరావు బేడ బుడగ సంఘం గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు ఊర గోపి మరియు బోయ సామాజిక వర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్, ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంగా పనిచేయాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగరంలో రానున్న 10 రోజుల్లో పారిశుధ్య పనుల్లో మార్పు రావాలని, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో గుంటూరు నగర ప్రజ లకు మెరుగైన పారిశుధ్యం అందించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య విభాగ, ఇంజినీరింగ్ అధికారులతో నగరంలో పారిశుధ్య పనులు, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, చెత్త తరలింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రానున్న 10 రోజుల్లో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టడం ద్వారా మెరుగైన పారిశుధ్యాన్ని నగర ప్రజలకు అందించడంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు భాద్యత తీసుకోవాలని ఆదేశించారు. శానిటరీ సూపర్వైజర్లు ప్రతి రోజు ఒక సచివాలయం పరిధిలో పర్యటించి సమగ్ర పారిశుధ్య పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలన్నారు. శానిటరీ ఇన్స్పె క్టర్ల వారిగా పారిశుధ్య కార్మికుల రేషనలైజేషన్ జరగాలని, ప్రధాన రోడ్లు, డ్రైన్ల పూడికతీత, ఇంటింటి చెత్త సేకరణకు కార్మికులకు భాధ్యతలు కేటాయించాలని ఎస్ఎస్ లను ఆదేశించారు. ఈ–ఆటోలు ఉన్న ప్రాంతాల్లో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, తడిపొడి వేరుగా జరగాల్సిందేనని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో రోడ్లపై, కాల్వల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు శానిటరీ కార్యదర్శులు అవగాహన కల్గించాలన్నారు. నగరంలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లను, టెర్రస్, కిచెన్ గార్డెన్ లను ప్రోత్సహించాలని, వారికి అవస రమైన కోకో పిట్ ను అందించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లోని ప్రధాన రహదారుల్లో రాత్రి సమయంలో పారిశుధ్య పనులు చేపట్టడానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేయా లని సిఎంఓహెచ్, ఎంహెచ్ఓలను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల కోసం కేటాయించిన ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, ఈ–ఆటోలకు జిపిఎస్, ఈఈలను ఆదేశించారు. ఏటుకూరు రోడ్ లోని డంపింగ్ యార్డ్ లో విండ్రో కంపోస్ట్ యూనిట్ కు ప్రత్యేకంగా ఒక ఎక్స్వేటర్ ను కేటాయించాలని ఈఈని, పొన్నూరు రోడ్ లోని జిటిఎస్ వద్ద నూతన వేబ్రిడ్జిని నిర్మించాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న జిటిఎస్ ల నిర్మాణ పనులను వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెహికిల్ షెడ్ లోని వాహనాలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని, నగరంలో పారిశు ధ్య పనుల కోసం ఎక్కడ అవసరం ఉన్నా వెంటనే సంబందిత వాహనాన్ని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈ కొండారెడ్డి, యస్.యస్.లు రాంబాబు, ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, పాల్గొన్నారు.

# 10 నుండి నాటకోత్సవాలు

మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కే.ఆర్.కె. ఈవెంట్స్ నిర్వహణలో డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాసమితి ఆధ్వర్యంలో 12వ నాటకోత్సవాలు ఈ నెల 10,11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామకృష్ణప్రసాద్ కాట్రగడ్డ తెలిపారు. 10న ముప్పా అంకమ్మరావుకు అభినందన సత్కారం సభానంతరం సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారిచే హక్కు నాటిక ప్రదర్శన, 11న సుదర్శన సూపర్ స్పెషాలిటి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్, పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ, సభానంతరం శ్రీ కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారిచే నాలోన నీవే నాటిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

# నమస్తే పథకంలో నమోదు కండి... కమిషనర్ నయీామ్



పొన్నూరు మేజర్ న్యూస్ : సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ చేసే స్త్రీ,పురు షులు తమ యొక్క వివరాలు మీ సచివాలయ పరిధిలో అందచే యాల అని మున్సిపల్ కమిషనర్ నయీామ్ అహ్మద్ తెలిపారు. పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో సీవరేజ్ డ్రైనేజీస్ మరియు డి స్లెడ్జింగ్ ఆపరేషన్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ నందు పనిచేయుచున్న స్త్రీ పురుషులు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సంబంధిత వివరాలు ఆయా వార్డుల పరిధిలో గల సచివాలయాల యందు శానిటేషన్ సెక్రటరీల వద్ద నమోదు చేయించుకోవాలని పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ నాయిమ్ అహ్మద్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. దీనికి సంబంధించి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఏదైనా సంస్థలో పనిచేస్తున్న గుర్తింపు కార్డు, కుటుంబ వివరాలు, వారి యొక్క ఆదాయ వివరాలు( జీతభత్యాల నకళ్ళు ) అందచేయాలని ఆయన సూచించారు.

# శ్రీమద్భగవద్గీత ఆధ్యాత్మిక ప్రవచనం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరుగుల బంగారుబాబు సౌజన్యంతో బుధవారం శ్రీమద్భగవద్గీతలోని కర్మసన్యాసయో గః పై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్మయ మిషన్ బ్రహ్మచారి సువీరా నందస్వామి ప్రవచనం చేస్తు భగవంతుడు ప్రాణుల పుణ్య, పాప కర్మలలో దేనికి భాగస్వామి కాడన్నారు, అజ్ఞానముచే జ్ఞానము కప్పబడియుండుట వలన ప్రాణులు మోహితులవుతారన్నారు, అజ్ఞానము పరమాత్మతత్త్వజ్ఞాన ప్రాప్తి ద్వారా తొలగిపోతుందని తెలిపారు.

# నేషనల్ మీట్ కు 21 మంది ఎంపిక



గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ : హైదరాబాదులో జరిగే నేషనల్ మీట్ కు గుంటూరు జిల్లా నుండి 21 మంది సెలెక్ట్ అయినట్లు మాస్టర్ అథ్లెటిక్స్ ప్రెసిడెంట్ లాల్ వజీర్ వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీ నుండి 11వ తేదీ వరకు గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఆటల పోటీలు జరుగుతాయన్నారు గతంలో వైజాగ్ మాస్టర్ అతలిటిక్స్లో పాల్గొని విజయం సాధించినటువంటి వారిని ఎన్టీఆర్ స్టేడియంలో తర్ఫీది ఇచ్చి నేషనల్ మీట్ కు పంపిస్తున్నట్లు ఆయన వివరించారు ఈవెంట్లో 40 సంవత్సరాలు దాటిన ప్రతి క్రీడాకారులు సాధన చేసి ఆటలు పోటీల్లో పాల్గొనవచ్చు అని తెలిపారు నేషనల్ మీట్ కు ఎంపికైనటువంటి క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## దిశ డిఎస్పీగా సుబ్బారావు బాధ్యతలు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బివి సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. 1991 బ్యాచ్ చెందిన ఆయన ఇప్పటివరకు ఏలూరు రేంజ్ పరిధిలో బాధ్యతలు నిర్వర్తించారు. విజయవాడ ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీగా పని చేస్తూ బదిలీపై గుంటూరు దిశ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ కి వచ్చే అర్జీదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను అన్నారు. ఆర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తానని సూచించారు.

## ఫిరంగిపురం సీఐగా వీరేంద్రబాబు బాధ్యతలు



ఫిరంగిపురం మేజర్ న్యూస్ : ఫిరంగిపురం సీఐగా వీరేంద్రబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఫిరంగిపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తామన్నారు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పేకాట, మట్కా ఇసుక అక్రమ రవాణాపై రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.

## ఓటర్ మార్పు చేర్పుల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఓటరు మార్పు, చేర్పు, తొలగింపుల దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ)లు ప్రత్యేక శ్రద్ధతో వెరిఫికేషన్ చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులతో ఎన్నికల ఓటర్ల తుది జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఓటరు తుది జాబితా అనంతరం నూతన ఓటు నమోదు, మార్పుల దరఖాస్తులు అందుతున్నాయని, వాటిని బిఎల్ఓలు నిశితంగా పరిశీలించాలన్నారు. తొలగింపు దరఖాస్తులు వస్తే జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తప్పనిసరి అని అన్నారు. బిఎల్ఓలకు కేటాయించిన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా వచ్చే వరకు తనదే భాద్యత అని, అనధికారికంగా సెలవులు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, కేంద్రంలో మౌలిక వసతులపై సూపర్వైజరి అధికారి, ఏఈఆర్ఓలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సూపరిండెంట్లు ప్రసాద్, పద్మ, డిప్యూటీ తహసిల్దార్లు బి.భాస్కర్, మల్లేశ్వరరావు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఈనెల 13న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం.. ఎంపీడీవో రత్నజ్యోతి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 13వ తేదీన పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగునని ఎంపీడీవో పి. రత్నజ్యోతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ భవనంపద్మలీల అధ్యక్షతన జరిగే సమావేశంలో మండలం అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, బడ్జెట్ వివరాలు తదితర అంశాలపై చర్చించెదరని ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

# యువత చంద్రబాబుకు అండగా ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మొదటి ఓటు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తమ విలువైన ఓటును రాష్ట్ర దశ దిశా మార్చేందుకు వెయ్యాలి కాని వినాశనానికి కాదని ఎపి లీడర్స్ వారియర్స్ గా ఎంపిక కాబడ్డ యువత విద్యార్థి మహిళా నేతలు బుధవారం పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా "మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్" పేరుతో నూతనంగా ఓట్లు పొందిన యువత విద్యార్థిని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ఆవశ్యకతను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ కి ఎందుకు ఓటువేయాలి అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే "మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్" కార్యక్రమ ప్రారంభం సందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయంలో ఎపి లీడర్స్ వారియర్స్ గా ఎంపిక కాబడిన యువజన,విద్యార్థి, మహిళ నాయకులతో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు తొలిసారి ఓటు పొందిన యువతీ యువకులు వినియోగించుకోబోయే తోలి ఓటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వెయ్యాలి కానీ వినాశనానికి కాదనని తోలి ఓటు వినియోగించుకోబోయే యువతి యువకులను కలిసి చైతన్య పరుస్తామని తెలిపారు.వివిధ రూపాల్లో క్యాంపైన్ లతో తోలి ఓటు వేసుకునే యువతను ఆకర్షించి టిడిపి చేసిన అభివృద్ధి సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధి ఉద్యోగ ఉపాధి కల్పన గడచిన 56 నెలల కాలంలో నిరుద్యోగ రేటులో ఎపి మొదటి స్థానంలో రావటాన్ని అందుకు అధికార వైకాపా చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను సవివరంగా వివరించి ఫస్ట్ ఫార్ ఎపి కోసం తప్ప వినాశనానికి కాదని మేలుకొల్పుతామన్నారు. రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి పోపూరి నరేంద్ర మాట్లాడుతూలి దొంగ ఓట్లతో భారీ బోగస్ ఓట్ల చేర్పులతో దొడ్డిదారిన అధికారంలోకి వద్దామనుకుంటున్న వైకాపాకు ఫస్ట్ ఓటర్ల మొదట ఓట్లతో బుద్ది చెప్పి ఎపి అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. పేరాష్ట్ర తెలుగు విద్యార్థి ఉపాధ్యక్షులు రాయపాటి అమృత్ రావు, తెలుగు విద్యార్థి అధ్యక్షులు కంచర్ల ధర్మ తేజ లు మాట్లాడుతూలి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారని 2021లో దేశవ్యాప్తంగా 7.50 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో రెండు లక్షల కిలోలు ఒక్క మన రాష్ట్రం నుండే దొరకడం, దేశంలో సుమారు 50% గంజాయి సరఫరా ఏపీ, ఒడిశాల నుంచి జర గడం నిజం కాదా అని ప్రశ్నిం చారు. యువతకు ఉద్యోగ కల్పన చేయలేని ఈ అసమర్ధ ప్రభుత్వం వల్ల భవిష్యత్తుపై నిరాశకు లోనైనా యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారు. తెలుగుమహిళా నాయకురాలు ఎపి వారియర్ తులసి మౌళిక మాట్లాడుతూలి ఓటు వేయటం మన అందరి హక్కు, సరైన సమయంలో మన హక్కు మనం వినియోగించుకోవడం వల్ల మాత్రమే మన భవిష్యత్తు మనం సరిదిద్దుకోగలం. my first for cbn కాంపెయిన్ ద్వారా నేటి యువతకు ఓటు హక్కు ఉపయోగించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తూ ప్రజలలో మన భవి ష్యత్తు కోసం మనం చేయవలసిన మన కర్తవ్యాల గురించి అవగాహన తీసుకొనిరావడానికి మా వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గుం టూరు జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, పశ్చిమ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, తెలుగుయువత నాయకులు శొంఠినేని అనిల్ ,శేషాద్రి సాంబశివరావు,గాలి ఉపేంద్ర తథితరులు పాల్గొన్నారు.

# గురువుకు వందనం చేసిన గురువులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వారంతా విశ్రాంత గురువులు.. అర్ధశతాబ్దం కిందట నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో కలిసి చదువుకున్నారు. 50 ఏళ్ళ తర్వాత వారంతా కలిశారు. సోకాల్డ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలా విందులు – వినోదాలతో కాలక్షేపం చేయకుండా జీవితపు చివరి అంచులకు చేరిన తమ గురువును వెతుక్కుంటూ వెళ్ళి ఘనంగా సత్కరించారు. తద్వా రా తమకు విద్యాబుద్దులు నేర్పి సాటి గురువులుగా, సంఘంలో ఉన్నతమైన వ్యక్తుల్లా తీర్చిదిద్దిన గురువు పట్ల తమకున్న గౌరవ మర్యాదలను ఘనంగా చాటుకు న్నారు. గురువును మించిన శిష్యులు.. గురువుకు పంగనామం పెట్టే శిష్యులు.. గురువు గారు, గురువుగారు అంటూనే గురువుగారికి వెన్నుపోటు పొడిచే శిష్యులు కోకొల్లలుగా ఉన్న నేటి కలికాలంలో... గురువుకు వందనం చేసిన ఈ గురువుల ఉదంతానికి గుంటూరు చక్కని వేదికగా నిలిచింది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే... ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో 1973-76 బ్యాచ్కి చెందిన విద్యార్థులలో అధిక శాతం మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులుగా స్థిరపడ్డారు. మరికొంతమంది అనేక ఉన్నత పదవులలో పనిచేసారు. వారంతా 50 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత బుధవారం గుంటూరులో కలిశారు. కుశల ప్రశ్నలు, ఉభయ కుశలోపరుల తర్వాత తమకు ఆ రోజుల్లో విద్యా బుద్దులు నేర్పి ప్రస్తుతం విద్యానగర్లో శేషజీవితం గడుపుతున్న రాజనీతి శాస్త్ర విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వై రత్నారెడ్డి దంపతులను కలిసి శాలువలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. తద్వారా పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కంజుల సత్యనారాయణరెడ్డి, వెంకట్రావు, కృపానందం, నరసింహారెడ్డి, నాగరాజు, శౌరమ్మ, చిన్నమ్మ, ఉషారాణి, కృపారావు, సుబ్బారావు, కోటేశ్వరరావు, అప్పారావు, జార్జి, గాలిబు, హనుమంతరావు, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవా నిలయం భవన నిర్మాణానికి రూ 1 లక్ష విరాళం అందజేసిన దాత



పొన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కసుక్రర్రు గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న అమ్మా సేవా నిలయం నూతన భవనానికి పట్టణానికి చెందిన చే రెడ్డి మాధవరావు తులసీదేవి దంపతులు తన తల్లిదండ్రులు చే రెడ్డి సాంబశివరావు, వెంకటరత్నం అత్తమామలు ఆలపాటి సీతారామయ్య రాధా మనోహరి ల జ్ఞాపకార్థం రూ 1 లక్ష విరాళాన్ని బుధవారం అందజేశారు. ఆమేరకు చెక్కును అమ్మ సేవా నిలయం నిర్వాహకులు ఆంటోనీ స్వామి కు అందజేశారు. ఈ సందర్భంగా అమాసేవా నిలయం నిర్వాహకులు ఆంటోనీ స్వామి మాట్లాడుతూ అమ్మ సేవా నిలయం నూతన భవనానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందజేయాలని ఆయన కోరారు. తద్వారా వృద్ధులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు నరసింహాచార్యులు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలపై దళిత సంఘాలు మండిపాటు



పొన్నూరు మేజర్ న్యూస్ : బాపట్లలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రోడ్డు మార్గంలో గుంటూరు నుంచి బాపట్ల వెళ్తూ పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో కాన్వాయ్ కొంతసేపు ఆగింది. ఆమె కారులోనే కూర్చొని వర్కింగ్ ప్రెసిడెంట్ రఘువీరారెడ్డి చేత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయించారు. షర్మిల తీరుపై అంబేద్కర్ వాదులు, దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒంకింత అసహనం వ్యక్తం చేసి మండిపడ్డారు.

# నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9 వ తేదీన ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికి అల్బెండజోల్ మాత్రలు వంద శాతం మ్రింగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. బుధవారం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి , డిఆర్ఓ పెద్ది రోజా, డి యం అండ్ హెచ్ డా. విజయలక్ష్మీ , ఆర్ బి ఎస్ కె కో ఆర్డినేటర్ డా.శ్రావణ బాబు లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 9 వ తేదీన అంగన్ వాడీ , ప్రభుత్వ , ఎయిడెడ్ , ప్రైవేట్ స్కూల్స్ మరియు జూనియర్ కాలేజీ లోని 4,72,534 మందికి అల్బెండజోల్ మాత్రలు వంద శాతం తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖాధికారులను ఆదేశించారు. గత ఏడాది వంద శాతం మందికి అల్బెండజోల్ మాత్రలు 19 సంవత్సరాల లోపు వారందరికి అందించి కార్యక్ర మం విజయవంతం చేసినట్లుగా ఈ ఏడాది కూడా అదే స్పూర్తితో రెండు దఫాలుగా ఫిబ్రవరి మరియు ఆగష్టు మాసాలలో అల్బెండజోల్ మాత్రలు వంద శాతం అందించి రక్తహీనతను నిర్మూలించాలని కోరారు. అల్బెండజోల్ మాత్రలు సంబంధిత కేంద్రాలకు సకాలంలో అందించి ఫిబ్రవరి 9 వ తేదిన 19 సంవత్సరాల లోపు వారందరికి కూడా వంద శాతం అల్బెండజోల్ మాత్రలు మ్రింగిం చాలని కోరారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో కలిగే దుష్ప్రభావాలలో ముఖ్యంగా రక్తహీనత కలిగి తద్వారా అలసటకు , నిరుత్సాహానికి గురై సరిగా చదువుపై శ్రద్ద పెట్టలేకపోవడం , శారీరక ఎదుగుదల లేకపోవడం వంటివి సంభవిస్తాయనే వాస్తవాలను పిల్లల తల్లితండ్రులకు కూడా అవగాహన కలిగించాలన్నారు. అలాగే అల్బెండ జోల్ మాత్రలు ఒకటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను నీటిలో కలిపి త్రాగించడం, రెండు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల లోపు వారికి ఒక టాబ్లెట్ ను భోజనానంతరం ఒక గంట తరువాత నమిలి మ్రింగేటట్లు అవగాహన కల్పించి 19 సంవత్సరాల లోపు పిల్లలందరు కూడా నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు మ్రింగేటట్లు పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నులిపురుగుల నివారణకు చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు.

# వై.యస్ షర్మిల కు ఘనస్వాగతం పలికిన పొన్నూరు కాంగ్రెస్ శ్రేణులు

పొన్నూరు మేజర్ న్యూస్ : రాజన్న రాజ్యం ఏర్పాటు కాంగ్రెస్ తోనే సాధ్యమంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిలా రెడ్డి చేపట్టిన రాష్ట్ర పర్యటన లో భాగంగా బుధవారం బాపట్ల లో ఏర్పాటుచేసిన భారీ రోడ్ షో బహిరంగ సభ నేపథ్యంలో బాపట్ల వెళ్తూ పొన్నూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో మాట్లాడారు . పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జక్కా రవీంద్రనాథ్ నేతృత్వంలోని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు వందల సంఖ్యలో షర్మిలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరా రెడ్డి స్వర్గీయ జక్కా శ్రీనివాస్ పార్టీకి చేసిన సేవలను షర్మిల కు తెలియజేసి, చేయగా జక్కా రవీంద్రనాథ్ షర్మిలకు 'అభయ హస్తాలు' మెమెంటోతోపాటు పొన్నూరు నేతన్నలు ప్రత్యేకంగా నేసిన ఖాదీ చీరను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, చేబ్రోలు పెదకాకాని మండలాధ్యక్షులు మండలనేని కోటయ్య, కంతేటి ఎలమంద, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జక్కా రవీంద్రనాథ్ ను షర్మిలకు పరిచయం

# పోతినేనికి శ్రీనివాసరావుకు మాతృ వియోగం



మంగళగిరి, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తల్లి పోతినేని శేషమ్మ (70) బుధవారం ఉదయం మంగళగిరి పట్టణంలోని నివాసంలో మృతి చెందారు. మాజీ మంత్రి నక్కా అనందబాబు, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, వైకాపా మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ గంజి చిరంజీవి, టిడిపి నియోజకవర్గ సమన్వకర్త నందం అబద్దయ్య, మన్నవ సుబ్బారావు తదితరులు శేషమ్మ భౌతిక ఖాయంకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పోతినేని శ్రీనివాసరావు కు తన ప్రగాఢ సానూభూతిని తెలియచేశారు. రాష్ట్ర టిడిపి కార్యాలయం నుండి ఎవి రమణ, కృష్ణ తదితరులు పోతినేనిని పరామర్శించారు. ఆమె భౌతిక కాయానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, గుంటక సాంబి రెడ్డి, బూర్ల శ్రీనివాసరావు, తదితరులు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంగళగిరి నియోజకవర్గ సిపిఎం నాయకులు జెవి రాఘవులు, చెంగయ్య, టిడిపి నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, వల్లభనేని వెంకట్రావు, దామర్ల రాజు, జంగాల సాంబశివరావు, పడవల మహేష్, వల్లభనేని భార్గవ్, తోట సాంబశివరావు శేషమ్మ బౌతికఖాయంకు నివాళ్లు అర్పించి పోతినేనికి తమ ప్రగాఢ సానూభూతిని తెలిపిన వారిలో ఉన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు పొతినేని నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభమౌతుందని, పాత మంగళగిరి స్మశాన వాటికలో శేషమ్మ అంత్యక్రియలు నిర్వహించటం జరుగుతుందని పోతీనేని శ్రీనివాసరావు కుటుంబీకులు తెలిపారు. పోతినేని శేషమ్మ మృతి పట్ల నారా లోకేష్ సంతాపం టిడిపి సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు మాతృమూర్తి శేషమ్మ మృతి పట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం తెలియజేచేశారు. వారి ఆత్మకి శాంతి కలగాలని పోతినేని శ్రీనివాసరావు, కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఓ ప్రకటన లో తన ప్రగాఢ సానూభూతిని తెలియచేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పట్టణ సిఐ



మంగళగిరిటౌన్, మేజర్ న్యూస్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళగిరి పట్టణ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం పట్టణ పోలీసు స్టేషన్ సిఐ శ్రీనివాసరావు తమ సిబ్బంది తో కలిసి పరిశీలించారు.ఓటర్లకు అవసరమైన సదుపాయాలు ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాలలో కరెంట్, ఫర్నిచర్,నీటి వసతి,టాయిలెట్స్,వృద్దులు, వికలాంగులకు కొరకు ర్యాంపులు ఉన్నాయో లేదో పరిశీలించారు.పట్టణ పరిధిలో 22 పోలింగ్ కేంద్రాలలో 62 పోలింగ్ బూతులు ఉన్నాయని ఎన్నికల సమయానికి పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికలను ప్రశాంతంగా,పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఖాజీ బాబు,పోలీసు సిబ్బంది వేణు ప్రసాద్,శ్రీనివాసరావు, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ విద్యార్థినికి పీహెచ్‌డీ



చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన దొడ్డ భార్గవి అనే విద్యార్థినికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బుధవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " డిజైన్, సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటెరోసైక్లిక్ కాంపౌండ్స్ బేస్డ్ ఆన్ సాక్యుబిట్రిల్, పైపరజినీఅండ్ ఇండజోల్ మోయిటీస్ అండ్ దేయిర్ బయలాజికల్ యాక్టివిటీస్" అనే అంశంపై విద్యార్థిని పరిశోధన చేసిందని పేర్కొన్నారు. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కోయ ప్రభాకర్, డాక్టర్ ఎం.శిరీషలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన దొడ్డ భార్గవి హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్–ఐఐసీటీ)లో పోస్ట్ డాక్టోరల్ ఫెల్లోషిప్‌కు కూడా ఎంపికైందని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాతో పాటు పోస్ట్‌డాక్టోరల్ ఫెల్లోషిప్ పొందిన దొడ్డ భార్గవిను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ అభినందించారు.

# నా సంపాదన ప్రజలకు పంచేందుకు సిద్ధమే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాబోయే తెలుగుదేశం–జనసేన ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పుడున్న పథకాలకు అదనంగా డబ్బులు జోడించి ఇస్తామే తప్ప.. వాటిని రద్దు చేసే ఆలోచనే లేదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు ఉమ్మడి నిధి ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. తన సంపాదన ప్రజలకు పంచేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. జనసేన–తెదేపా వస్తే ఎంత ఉదారంగా ఇవ్వగలమో చూపిస్తామన్నారు. పేదలకు ఏనాడూ జగన్ జేబులో నుంచి ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారానికి అధ్యయనం చేస్తున్నామన్నారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు 226 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. పవన్ సొంత నిధుల నుంచి రూ.3.5 కోట్లు ఇచ్చారని తెలిపారు.

# ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై హైకోర్టులో విచారణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (ఏపీ భూమి హక్కు చట్టం)ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. 4 వారాల గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటరు దాఖలు చేయలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వై.బాలాజీ కోర్టుకు తెలిపారు. కౌంటరు దాఖలుకు మరికొంత సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా.. ధర్మాసనం రెండు వారాల సమయం ఇచ్చింది. ఈలోగా అమలు చేసే అవకాశముందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అమలు చేస్తే అత్యవసర పిటిషన్ దాఖలు చేసేందుకు పిటిషనర్‌కు అవకాశం ఇస్తామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది.

## మైనార్టీల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పేర్కొన్నారు మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ సయ్యద్ హజరత్ బాజీ షాహీద్ ఔలియా దర్గా నందు రెండు కోట్ల వ్యయంతో రాష్ట్ర ఒక బోర్డు నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ప్రహరీ గోడ ప్రారంభోత్సవానికి అంజాద్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పొన్నూరు నియోజకవర్గంలో మైనార్టీల అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్నారని ఆయన చొరవతోనే రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని అన్నారు గత ప్రభుత్వాలు మైనార్టీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని క్యాబినెట్లో మైనార్టీ మంత్రి లేకుండా పరిపాలన కొనసాగించారని మైనార్టీలకు రావలసిన వాటా వారి హక్కులను కూడా గత ప్రభుత్వం హరించిందని ఆయన అన్నారు దీవంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి వారి పురోభివృద్ధిలో విశేషంగా కృషిచేసి తన ఘనత చాటుకుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి మైనార్టీల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన జగనన్న విదేశీ దీవెన వంటి గొప్ప పథకాలతో మైనార్టీ పిల్లలకు డాక్టర్లు గాను ఇంజనీర్లుగాను ఉన్నత చదువులు చదువుకునే వారిగాను తీర్చిదిద్దారని అన్నారు పొన్నూరు గడ్డ మాది అని గొప్పలు చెప్పుకునే గత పాలకులు 25 సంవత్సరాలుగా పొన్నూరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని 25 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ఐదేళ్లలో కిలారి వెంకట రోశయ్య చేసి చూపించారని గుంటూరు పార్లమెంటు పరిధిలో అత్యధిక నిధులతో అత్యధిక అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేసిన ఘనత కిలారి వెంకట రోశయ్య కి దక్కుతుందని ఆయన అన్నారు పొన్నూరు ఇంకా అభివృద్ధి చెందాలన్నా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలన్నీ పురోభివృద్ధి సాధించాలన్న మళ్లీ తిరిగి కిలారి వెంకట రోశయ్యను ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని నియోజకవర్గ ప్రజలు రోశయ్యకు అండగా నిలబడాలని ఆయన కోరారు కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నంబూరు సుభాని జడ్పిటిసి గొల్ల జ్యోతి ఎంపీపీ టి శ్రీనివాసరావు సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ ఉపాధ్యక్షులు షేక్ ఆరిఫ్ కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ ఎంపిటీసీలు పంచాయతీ వార్డు నెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి అవినాష్ రెడ్డి ఆలపాటి రాఘవ సుంకర కృష్ణారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమారుడు హత్య కేసులో తల్లి మరొక వ్యక్తి అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: కుమారున్ని దారుణంగా హత్య చేసిన కేసులో అతని తల్లితోపాటు మరొక వ్యక్తిని బుధవారం నగరంపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం రాత్రి నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిధి శ్రీనివసరావుపెట పీకలవాగు వద్ద అక్రమ సంబందం నేపథ్యంలో కన్న కొడుకు సుభాని ని తల్లి షేక్ జరీనా బేగం, ప్రియుడు చిన్న బాజీ తో కలిసి హతమార్చినది. గత కొంతకాలంగా జరీనా బేగం లింగాయపాలెం ఫ్లాట్స్ చెందిన బాజీతో విహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయ%శీ% తెలిసి బేగం కుమారుడు తల్లి వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నాడు. పలుసార్లు సుభానికి, బాజీకి వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఇంట్లో నిద్రపోతున్న సుభానిని ఇరువురు కలసి రోకలి బండతో దాడి చేసి హతమార్చారు. అనంతరం పరారైనారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇరువురిని అరెస్ట్ చేసినట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి అభినందించారు.

## మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం తో యువతలో చైతన్యం తెస్తాం : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ :బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 2 వ డివిజన్ ఇజ్రాయెల్ పేట ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం జనసేన పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను జరగబోయే అభివృద్ధి ని వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడంలో సైకో రెడ్డి ఇంటికి పంపడానికి ఈసారి యువత కీలకపాత్ర పోషించబోతున్నారని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 18 సంవత్సరాల నిండిన కొత్త ఓటర్లందరిని కలిసి వారిలో చైతన్య నింపి తమ ఓటును తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు కి వేసే విధంగా మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కొత్తగా ఓటు వచ్చిన ప్రతి ఒక్కరూ తమ విజ్ఞానంతో రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే విధంగా తమ ఓట్లను టిడిపికి వేయడానికి సిద్ధంగా ఉన్నారని అరాచక పాలన చేస్తున్నాయి సైకో రెడ్డిని తాడేపల్లి కొంప నుండి చంచల్గూడా జైలుకు తరవడం ఖాయమని తెలియజేశారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు షైక్ జబి ఖాన్, సయ్యద్ అన్వర్, రత్తయ్య,బెళ్ళ వెంకటేశ్వర్లు, రాజేష్, భాషి,కోటి,నాగూర్ మీరా,నాగేశ్వరావు, బాబు, శివ,ఖాదర్, మహేష్, భవాని రహమునిస, గౌతమ్, ఖరిమా, గౌస్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మస్తుతి పరనిందలా ఏపీ బడ్జెట్ : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్ : జగన్ సర్కార్ ఉభయ సభల్లో చేసిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి పరనిందలా సాగిందని, వైసీపీ ప్రభుత్వంలో ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం.. అవాస్తవాలు, అంకెల గారడీ.. అభూత కల్పనల మేళవింపు తప్ప అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.4.25 లక్షల కోట్ల నగదు బదిలీతో పేదరికం తొలగించామని ఆర్థిక మంత్రి ప్రకటించడం వింతగా ఉందన్నారు. అప్పులు చేసి డబ్బులు పంచితే, అది పేదరిక నిర్మూలన ఎలా అవుతుంది? అని నిలదీశారు. రాష్ట్రం రూ.12 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతే... బడ్జెట్లో అప్పులు తమ హయాంలోనే తక్కువ చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి ఉందా? ఆదాయ, వ్యయాలకు పొంతన ఉందా? అని ధ్వజమెత్తారు. విభజన సమస్యలు పరిష్కరించామని చెబుతున్న ఆర్థిక మంత్రి... ప్రత్యేకహెూదా, రైల్వేజోన్ భూకేటాయింపులు, పోలవరంకు నిధులు, కడప స్టీల్ ప్లాంట్, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ వంటివి సాధించినట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... “ఆర్థికమంత్రి, నీలి మీడియా, జగన్‌రెడ్డి చెబుతున్నట్లు రాష్ట్రలో పేదరికం తగ్గితే ఐదేళ్లలో ఉపాధి లేక 21 వేల మంది యువకులు, 4వేల మంది రైతులు, రైతు కూలీలు, 200 మంది భవన నిర్మాణ కార్మికులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు? ప్రతి ఇంటిపై రూ.2 లక్షల పేదల సంపదను మద్యం పేరుతో దోచుకున్నది నిజం కాదా?. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రతీ ఇంటిపై రూ.3 లక్షల భారం పడింది. ద్రవ్యోల్బణం పెరిగింది... జీతాలు తగ్గాయి... ఫిట్‌మెంట్ 43 శాతం నుంచి 17 శాతంకు తగ్గింది. కార్మికుల నిజవేతనాలు తగ్గిపోయాయి... మోటార్ సైకిళ్ల కొనుగోళ్లు పడిపోయాయి. వైసీపీ పాలనలో కోటి 19 లక్షల ఎకరాల నుంచి 88 లక్షల ఎకరాలకు సాగుభూమి తగ్గింది. ఇదంతా పేదరికం పెరిగిందనేందుకు ప్రత్యక్ష ఊదాహరణలు. జగన్ ప్రభుత్వం రికార్డుల్లో మాత్రమే పేదరికం తగ్గింది కానీ వాస్తవం అందుకు విరుద్ధం.” అంటూ మోహనకృష్ణ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. నవరత్నాలు గొప్పగా చెప్పారు... కానీ లబ్దిదారుల్లో కోత, వారికి ఇచ్చే లబ్దిలో కోత విధించిన విషయాన్ని ఎందుకు ప్రస్తవించలేదు? పెట్టుబడులు భారీగా తెచ్చామని గొప్పలు చెబుతున్నారు... నిజానికి కొత్త కంపెనీ ఒక్కటి కూడా రాకపోగా, గతంలో వచ్చిన కంపెనీలు సైతం వైసీపీ నేతల ఒత్తిళ్లు తట్టుకోలేక ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. జగన్‌రెడ్డి గొప్పగా చెప్పుకునే నాడు-నేడు పథకం ఎక్కడా పూర్తిగా అమలుకాలేదు. చిన్నారులకు పురుగులు పట్టిన చిక్కీలు, పాముకళేబరాలున్న ఖర్జూరాలు, కుళ్లిన కోడిగుడ్లు పెట్టడమేనా జగనన్న గోరుముద్దలు అంటే? సంపన్న ఆంధ్ర అని బీరాలు పలుకుతున్న మంత్రి బుగ్గన వాస్తవాలు దాచి గొప్పలు చెప్పకోవడం మానుకోవాలని మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు.

## మల్లేశ్వరస్వామి దేవస్థానము, వేద పారాయణ పోస్టు మౌఖిక పరీక్ష పూర్తి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఖాళీగా ఉన్న శ్రీ కృష్ణయజుర్వేద పారాయణ పోస్టు నియామకపు ప్రక్రియను, దేవదాయశాఖ, కమిషనర్ నియమించిన వేద పండితులు ఎ. వెంకట రామకృష్ణ శర్మ, కె.త్రినాథ కళ్యాణ చందు, దేవదాయశాఖ అదనపు కమీషనరు టి.చంద్రకుమార్, ప్రాంతీయ సంయుక్త కమీషనరు సత్యనారాయణమూర్తి, ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. శ్రీనివాసరెడ్డి లతో కూడిన కమిటీ సభ్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో బుధవారము ఉదయం గం.11.00 నుండి అభ్యర్ధులకు మౌఖిక పరీక్ష నిర్వహించారు . పరీక్ష ప్రక్రియను వీడియో చిత్రీకరించారు. కృష్ణయ జుర్వేద పారాయణ పోస్టునకు 56 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోనగా 43 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఆలయ సహాయకమీషరు యస్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. పరీక్షకు సంబంధించిన ఉతీర్ణత అభ్యర్థిని దేవదాయశాఖ కమిషనర్ కు నివేదిక సమర్పించిన తదుపరి వెల్లడించుట జరుగునని ఆలయ సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి యస్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో, ధర్మకర్తలమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు గజ్జల సుబ్బాయమ్మ, కారంకి శివనాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మళ్ళ వెంకటరావు, మందాళ జ్యోతి తదితరులు పాల్గొన్నారు ఆందోళనలో అభ్యర్థులు వేద పారాయణ దారుడు పోస్ట్ కొరకు ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు ఇంటర్వ్యూ నిర్వహణ సరిగా లేదని పక్షపాత ధోరణితో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ముందుగానే తాము అనుకున్న అభ్యర్థికి పోస్టును రిజర్వ్ చేసి నామమాత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఉందని వారు పేర్కొన్నారు నోటిఫికేషన్లు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నవారు మాత్రమే అర్హులని ప్రకటించి ఎక్కడో పక్క రాష్ట్రంలో సర్టిఫికెట్లు తెచ్చుకున్న వారిని కూడా అర్హత లేని వారిని కూడా ఇంటర్వ్యూలకు పిలవడం చూస్తుంటే అనుమానంగా ఉందని వారు పేర్కొన్నారు

## దుర్గమ్మ సన్నిధిలో బడ్జెట్ ప్రతులకు పూజలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో బుధవారం 2024%--%25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, అదనపు కార్యదర్శి (ఎఫ్ఏసీ) బి.సునీల్‌కుమార్‌రెడ్డిలు బడ్జెట్ ప్రతులతో ఇంద్రకీలాద్రికి విచ్చేయగా ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు సాదరంగా స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థికశాఖ బృందం బడ్జెట్ ప్రతులను అమ్మవారి చెంతన ఉంచి పూజలు జరిపించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఛైర్మన్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావులు, ఎఈవో రమేష్‌బాబు అమ్మవారి ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందచేశారు.

# నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెనుభూతం లాంటి నూతన భూహక్కు చట్టం కోరల నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలంటే ఓటు అనే ఆయుధంతో వైసీపీ పాలకులకు బుద్ధి చెప్పాలి అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు గత మూడు నెలలుగాచేస్తున్న నిరసన దీక్షకు బుధవారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టాన్ని తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు ప్రతి బహిరంగ సభలోను చెబుతున్నారు అన్నారు. దాదాపు మూడు నెలలుగా న్యాయవాదులు విధులు బహిష్కరించి, రాష్ట్రంలోని మేధావులైన న్యాయవాదులు రోడ్డెక్కి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూ హక్కు చట్టం రద్దు చేయాలని ఉద్యమం చేస్తుంటే పాలకులు పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. భూమి వివాదాల్లో ఏదైనా చిన్న డిస్ప్యూట్ వచ్చిన మనకు తెలియకుండానే మన ఆస్తులపై ఈ నూతన భూ హక్కు చట్టం వల్ల ఇతరులు అధికారాలు సృష్టించుకుని దౌర్జన్యంగా వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టం ద్వారా ఆస్తులను లాక్కోవడం జరుగుతుందని, గతంలో వివాదాలు వస్తే న్యాయస్థానమునకు వెళ్లి వివాదాలు పరిష్కరించుకునేవారుమని, నేడు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నూతన భూ హక్కు చట్టం వల్ల న్యాయస్థానాల పరిధిని తప్పించి ఆర్డీవో స్థాయి అధికారికి బదలాయించడం వల్ల అధికారంలో ఉండే వారి కనుసన్నల్లోనే అధికారులంతా పనిచేసే పని ఉంటుంది కాబట్టి పూర్తిగా న్యాయం అనేది దొరక్కుండా ఉండే పరిస్థితి ఉంటుంది అన్నారు.

ఈ నూతన భూ హక్కు చట్టం వల్ల పెద్ద ఎత్తున నగదు మారే అవకాశం కూడా ఉంటుంది అన్నారు. అధికారాన్ని ఉపయోగించుకుని ఈ నూతన భూహక్కు చట్టం వల్ల సామాన్యులు నష్టపోయే పరిస్థితి ఉంటుంది అన్నారు. న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు ప్రజలకు హాని కలిగించే ఈ నూతన భూ హక్కు చట్టంపై చేస్తున్న పోరాటానికి ప్రజలందరూ మద్దతు తెలియజేయాలని కొల్లు రవీంద్ర సూచించారు. నూతన భూ హక్కు చట్టంపై ఇంత ఉద్యమం జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించరు, రెవెన్యూ శాఖ మంత్రికిచెబితే ఏమి జరగటం లేదు కదా అని వారు మాట్లాడతారు. ఈ చట్టంపై న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించడం కూడా జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టి రఘురాం, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, న్యాయవాదులు, లంకే వెంకటేశ్వరరావు, కూనపు రెడ్డి శ్రీనివాస్, తాత రవి, టీ సత్యనారాయణ, జీవీఎల్ నరసింహారావు, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు, అజ్మతున్నీసా బేగం, లావణ్య, రమాదేవి, సర్వ లలిత కుమారి, ఎం సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నందివాడ ఎస్ఐగా యన్.చంటిబాబు



**నందివాడ, మేజర్ న్యూస్:** నందివాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా యన్.చంటి బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా నందివాడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి శిరీషను కోడూరుకు బదిలీ కాగా ఎన్టీఆర్ జిల్లాలో ఆగిరిపల్లి లో విధులు నిర్వహిస్తున్న యన్ చంటిబాబు నందివాడ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఆయన మండవల్లి, గుడివాడ టుటౌన్, హనుమాన్ జంక్షన్, వీరవల్లి పలు స్టేషన్లలో విశిష్ట సేవలందించారు. ఈ సందర్భంగా ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహాకరించాలన్నారు. మండలంలో ఎవరైనా పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఉప్పాలకు అడుగడుగున మంగళ హారతులు

**పెడన, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాముకు అడుగడుగున మంగళహారతులు నీరాజనాలు మహిళలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు ఈ నేపథ్యంలో అచ్చయ్య వారి పాలెం, జింజేరు గ్రామపంచాయతీలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జరుగుతున్న ప్రచారంలో ఉప్పాల గడపగడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు పెడన ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేయాలని కోరుతున్నారు. దీంతో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు, వైయస్సార్ పెన్షన్ కానుక, అమ్మఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, వైయస్సార్ ఆసరా, మద్యపాన నియంత్రణ, జలయజ్ఞం, వైయస్సార్ చేయూత, ఆరోగ్యశ్రీ, వైయస్సార్ రైతు భరోసా వంటి ప్రజా సంక్షేమ పథకాలు భారత దేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్ప ఏ ముఖ్యమంత్రి అమలు చేయట్లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న నవరత్నాలు





పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్య, మధ్యతరగతి వర్గ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ మరో మారు ముఖ్యమంత్రి అయితే నవరత్నాల పథకాలు యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పెడన నియోజవర్గ ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్ జగన్ ను రెండో దఫా ముఖ్యమంత్రి చేయాలని ఉప్పాల రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెడన, బంటుమిల్లి ఎంపీపీలు రాజులపాటి వాణి అచ్యుత్ రావు, వెలివల చినబాబు వైస్ ఎంపీపీలు యాదంరెడ్డి వరప్రసాద్, పరస వాకాలమ్మ, పెడన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి రామానాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, వైసీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లోయ ఆంజనేయులు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, ఎంపీటీసీలు అంకెం గిరిబాబు, బొల్లా ఉదయ్ కుమార్, దావు శ్రీను, సర్పంచుల సంఘం పెడన మండల అధ్యక్షులు దావు భైరవలింగం, సర్పంచులు వేముల సత్యనారాయణ, చిత్తజల్లు నరసింహారావు, పరస నరసింహారావు, పూరీళ్ల కోటేశ్వరరావు, వైసిపి నాయకులు తాత ఉమా బ్రహ్మ విష్ణు మహేశ్వర రావు, తిరుమని శ్రీనివాస్, జోగి శ్రీనివాసరావు, పరస పండు, కట్ట పైడియ్య, లింగ హరి శివ, పామర్తి సాంబశివరావు, కాగిత శ్రీహరి, పామర్తి బెనర్జీ, జొన్నల శ్రీనివాసరావు (కొండ), కాగిత వెంకన్న, ఊసల శ్రీనివాసరావు, జన్ను నరేంద్ర, భీమనబోయిన శివరాం, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరిని కలిసిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డా. ఆకుమళ్ళ నాని



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జరగనున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి దూదేకులకు సామాజిక న్యాయం జరిగేలా 5 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాల్లో ప్రాముఖ్యత కల్పించమని దగ్గుపాటి.పురంధేశ్వరి ని కోరిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డా. ఆకుమళ్ళ నాని ఉభయ రాష్ట్రాల యం.బి.సి. గౌరవ అధ్యక్షులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డా.ఆకుమళ్ళ నాని మాట్లాడుతూ బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి.పురంధేశ్వరి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇప్పుడు వరకు తెలుగు రాష్ట్రాలల్లో దూదేకుల కులాలకు ఏ పార్టీ నుంచి తగిన గుర్తింపు హోదా, ప్రాముఖ్యత కల్పించలేదని అగ్రవర్ణాల వారికే ప్రాధాన్యత ఇచ్చి మాకు ఎటువంటి ప్రాముఖ్యత కల్పించపోగా ఆంధ్ర రాష్ట్రంలో 25 లక్షల పై చిలుకు జనాభా కలిగిన దూదేకుల వారికి ప్రాముఖ్యత కల్పించక పోవటం మాకు చాలా చాలా బాధకరమైన విషయం మని కనీసం మేము ఉన్నామని గుర్తించమని పార్టీలకు, పాలకులకు తెలియజేస్తున్నామని డా.ఆకుమళ్ళ నాని తెలియజేశారు రేపు జరగనున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి దూదేకులకు సామాజిక న్యాయం జరిగేలా 5 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమెంట్ స్థానాల్లో అవకాశం ఇచ్చి మాకుతగినప్రాముఖ్యతకల్పించమనిదగ్గుపాటి.పురంధేశ్వరి కి ఒక వినతి పత్రం అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ సేక్రటరీ యం.డి.నర్. తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావమ్మకు నివాళులర్పించిన తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్:** మండలంలోని మునగచర్ల గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ తెదేపా నేతలతో కలిసి చిరుమామిళ్ల వెంకట్రావమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఎస్బీఐ సెక్యూరిటీ గార్డ్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్ డేవిడ్ తన నిజాయితీని చూపాడు. రామానగరంకు చెందిన కూరగాయల వ్యాపారి రాఘవయ్య బుధవారం ఉదయం బ్యాంకు ఏటీఎంలో నగదు డ్రా చేస్తూ డబ్బులు రావటంలేదనుకుని వెళ్లిపోయాడు. ఏటీఎం లావేదేవీను పరిశీలిస్తున్న డేవిడ్ ఏటీఎం నుంచీ డబ్బులు రావటంతో అప్రమత్తమై ఏటీఎం నుంచీ వచ్చిన రూ.5500ల నగదును తీసుకున్నాడు. విషయాన్ని బ్యాంకు మేనేజర్ భారతి దృష్టికి ఖాతాదారుడి వివరాలు తెలుసుకుని అతడిని పిలిపించి ఆ డబ్బును అందచేశారు. సెక్యూరిటీ గార్డ్ డేవిడ్ నిజాయితీని మేనేజర్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు అభినందించారు.



సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి

## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ విరాళం

### బ్యాంకుకు కలెక్టర్ ఎస్.డిల్లీరావు అభినందనలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవానుల కుటుంబాల సంక్షేమానికి చేపట్టే కార్యక్రమాలకు ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ రూ. 2 లక్షల విరాళం అందజేసింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులు బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు చేతుల మీదుగా విరాళానికి సంబంధించిన మెగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ రూ. 2 లక్షలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో వ్యక్తిగతంగా, సంస్థల తరఫున విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణకు అహర్నిశలు కృషిచేసిన సైనికుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి-2022 కార్యక్రమం ద్వారా రూ. 41.22 లక్షలను సమకూర్చి.. రాష్ట్రంలోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనే ఎన్టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని.. భవిష్యత్తులోనూ జిల్లాను ఇదే విధంగా ముందు వరుసలో నిలపాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. కార్యక్రమంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ చీఫ్ క్రెడిట్ ఆఫీసర్ వై.సత్యనారాయణ ప్రసాద్, ఏజీఎం ఎ.మదన్ మోహన్, విజయవాడ క్లస్టర్ హెడ్ జె.హరిప్రసాద్, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ వై.ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్ఈవో సుబ్బారావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా పాఠశాల విద్యాధికారి (డీఎస్ఈవో)గా బుధవారం విధుల్లో చేరిన యూవీ సుబ్బారావు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందన్నారు. పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన అందించడం ద్వారా ఫలితాల సాధనలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. పదో తరగతి పరీక్షలు ఆసన్నమవుతున్న తరుణంలో పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు డీఎస్ఈవోకు సూచించారు. 1989లో కృష్ణా జిల్లా డీఈవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరిన సుబ్బారావు.. తర్వాత వివిధ హోదాల్లో పనిచేసి 2020 నుంచి డీవైఈవోగా మచిలీపట్నంలో పనిచేసి.. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా డీఎస్ఈవోగా బాధ్యతలు చేపట్టారు.



# ఓటర్ల జాబితాలో బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం



బదిలీలకు సంబంధించి ఇప్పటి వరకు 671 దరఖాస్తులను స్వీకరించాం

482 దరఖాస్తులు అదే నియోజకవర్గానివి.

180 మాత్రమే ఇతర నియోజకవర్గాలకు బదిలీ కోరుతూ దరఖాస్తులు స్వీకరించాం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలో బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని.. ఫారం-8 కింద ఇప్పటి వరకు 6,257 దరఖాస్తులు స్వీకరించగా.. ఇందులో 5,583 దరఖాస్తులు పేర్ల సవరణకు సంబంధించినవని.. మిగిలిన 671 దరఖాస్తుల్లో 482 ప్రస్తుతం ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలోనే అంతర్గత చిరునామా మార్పులకు సంబంధించినవని.. మిగిలిన 180 ఇతర నియోజకవర్గాలకు బదిలీని కోరిన దరఖాస్తులు ఉన్నాయని పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి 45 దరఖాస్తులు మాత్రమేనని.. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా బదిలీలకు అనుమతించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలపై బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా బదిలీల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని.. సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ఓటర్ల జాబితా రూపొందించడం, తుది ఓటర్ల జాబితా రూపకల్పనలో రాజకీయ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి.. ఎటువంటి అవకతవకలు జరక్కుండా పారదర్శకంగా జాబితాను రూపొందిస్తూ తీసుకున్న చర్యలను ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి.. వారి దృష్టికి తీసుకొస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వార్తా పత్రికల్లో ప్రచురితమైన వార్తలను పరిశీలించి.. వాటిలో వాస్తవాలను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు దొర్లినా వాటిని సవరించేలా సంబంధిత అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో బదిలీలకు పన్నాగం పన్ని వేలాది ఓట్లను ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పులు చేస్తున్నారనే వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు. 671 బదిలీలకు సంబంధించిన దరఖాస్తుల్లో 482 ప్రస్తుతం ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలోనే అంతర్గత చిరునామా మార్పులకు సంబంధించినవని.. మిగిలిన 180 దరఖాస్తులు ఇతర నియోజకవర్గాలకు బదిలీని కోరిన దరఖాస్తులు ఉన్నాయని పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి 45 దరఖాస్తులు మాత్రమేనని.. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా బదిలీలకు అనుమతించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో బదిలీల్లో ఎలాంటి తప్పిదాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి రాలేదని.. వార్తా పత్రికల్లో వస్తున్న నిరాధార వార్తలపై ప్రజలకు తెలియజెప్పేందుకు ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజెప్పేలా చర్యలు తీసుకోవాలని.. ఈ విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు తాము కూడా తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉంటే వారిని ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించనున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. పైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, వై.రామయ్య (తెదేపా), బి.కిరణ్ (ఐఎన్‌సీ), పి.ఏసుదాసు (ఐఎన్‌సీ), పీవీ శ్రీహరి (బీజేపీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్ సీపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్‌పీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం) తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది జనసేన తెలుగుదేశం ప్రభుత్వమే





### జనసేన నగర అధికార ప్రతినిధి గయాసుద్దీన్

### అంగరంగ వైభవంగా ఐజా రథయాత్ర

**విజయవాడ మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపొంది జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) అన్నారు. బుధవారం ఐజా రథ యాత్ర పేరుతో పాల ఫ్యాక్టరీ వద్ద నుంచి వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు వెంటరాగా గయాసుద్దీన్ పంజా సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్, తెలుగుదేశం అధినేత చంద్రబాబుల ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతోందని చెప్పారు. కోస్తా ఆంధ్రాలో విజయవాడ పశ్చిమ మాత్రమే మైనార్టీలకు కంచుకోట వంటిదని, అందుకే విజయవాడ పశ్చిమ సీటును మైనార్టీలకు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. పశ్చిమలో జనసేన పార్టీకి ఉన్న ఏకైక మైనార్టీ నాయకుడిని తానేనని ఐజా చెప్పారు. గత ఎన్నికల నుంచి పార్టీ కోసం తాను ఎంతో కష్టపడుతున్నానని, అనేక కార్యక్రమాలను, ప్రజాసేవ కార్యక్రమాలను చేసినట్లు ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ సోదరులంతా జనసేన, టిడిపిలకి మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నెరవేర్చలేదని లేదని విమర్శించారు. అందుకే రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు మైనార్టీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పశ్చిమ టిక్కెట్ ను పొత్తులో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీలో ఎవరికిచ్చినా తాము పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తామని అన్నారు. జనసేన పార్టీ జెండా మోస్తున్న సిన్సియర్ నాయకుడు అయిన తాను జనసేన తరపున తనకు పశ్చిమ టిక్కెట్ కేటాయించాలని ఆశించడంలో తప్పు లేదని గయాసుద్దీన్ స్పష్టం చేశారు. నేటి తన ప్రజా యాత్రలో పెద్ద సంఖ్యలో యువత మహిళలు పాల్గొనడం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. గత నెలలో ఐజా ప్రజా యాత్ర పేరిట భవానిపురంలో చేసిన పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. నేటి రెండవ యాత్రకు కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు,జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని చెప్పారు. కాగా మార్గ మధ్యంలో సర్దార్ మరుపిళ్ళ చిట్టి విగ్రహానికి ఐజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఐజా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన రైతు బజార్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు



గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించినట్లు గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తోట కరుణ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు, గిడ్డంగుల మరమ్మతులకు నిధులు కేటాయిస్తూ పాలకవర్గం తీర్మానాలు చేసింది. 2022-23 సంత్సరంలో మార్కెట్ ఫీజు రూ. 2.47 కోట్లు, 2023-24లో రూ. 3.67 కోట్లు వసూలు చేయడం జరిగిందని గ్రేడ్ -1 కార్యదర్శి ఏ. కిషోర్ తెలిపారు. ప్రస్తుత మార్కెట్ యార్డు ట్రేజరి నిల్వ రూ. 14.24 కోట్లు ఉన్నట్లు వివరించారు. అనంతరం తోట కరుణ మాట్లాడుతూ...ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. వీటిలో నూతనంగా నిర్మిస్తున్న రామవరప్పాడు రైతు బజారుకు రూ. 1.05 కోట్లు, తేలప్రోలు రైతు బజారుకు రూ. 72 లక్షలు, నున్న రైతు బజారుకు రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గన్నవరం రైతు బజార్లో పార్కింగ్ ప్రాంతం లెవెలింగ్, అదనపు స్టాల్స్ నిర్మాణానికి రూ. 20.30 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల మరమ్మతులకు రూ. 35 లక్షలు, బాపులపాడు సబ్ యార్డులో గోదాముల మరమ్మతులకు మరో రూ. 17 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటి టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. కొత్త రైతు బజారుల ఏర్పాటు వల్ల ప్రజలకు సరసమైన ధరలకు కూరగాయలు లభించడంతో పాటు పరిసర ప్రాంత రైతులకు మేలు జరుగుతుందన్నారు. రానున్న కాలంలో రైతుల పంట పొలాలకు వెళ్ళే డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సునీల్, గ్రేడ్ -3 కార్యదర్శి పి. జ్యోతి, పలువురు పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించటకు బ్యూటిషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణా




విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించటమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని మెప్మా యం.డి వి.విజయ లక్ష్మి పేర్కొన్నారు. అందుకు గాను పట్టణ ప్రగతి యూనిట్లు, ఆహా క్యాంటీన్లు, జగనన్న మహిళా మార్ట్ లు, జగనన్న ఈ - మార్ట్ లు, బ్యూటిషియన్ కోర్స్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరగుచున్నదని, ఈ అవకాశాన్ని మహిళలందరూ వినియోగించుకొని, మహిళలందరూ ఆర్థిక సుస్థిరత సాధించాలని తెలిపారు. బ్యూటిషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణా కార్యక్రమమును ఆనూస్ వారి ద్వారా నిర్వహించుటకు శిక్షణా కార్యక్రమమును ఈ రోజు విజయవాడలో అనూస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బందర్ రోడ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనుస్ సి. ఈ. ఒ. అనురాధ, కృష్ణా జిల్లా పి. డి. పి.వెంకట నారాయణ, మెప్మా. ఏవో రామాంజనేయులు, మెప్మా ఎస్ఎంఎంలు ఆదినారాయణ, ఎన్ఎస్ఆర్ శ్రీనివాస్, రంగాచార్యులు, కృష్ణా జిల్లా, వీఎంసీ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కంచికచర్లలో గాజు గ్లాసులో చాయ్ కార్యక్రమం





### వైసీపీని ఇంటికి పంపించే బటన్ నొక్కుదాం

### జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి

కంచికచర్ల ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : నిబద్ధత, చిత్తశుద్ధి కలిగిన పవనకళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీలో చేరడం గర్వంగా ఉందని నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి అన్నారు. బుధవారం గాజు గ్లాసులో చాయ్ కార్యక్రమం కంచికచర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రమాదేవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు చరమగీత పాడేందుకు ఎటువంటి భేషజాలకు పోకుండా కలిసి పని చేయాలని అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్విరామంగా పార్టీని ప్రజలలోకి తీసుకు వెళ్ళటం జరుగుతుందని ఆమె తెలిపారు స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్లో రిక్షా కార్మికులు, తాపీ కర్మికులు వ్యవసాయ మహిళా కులిలతో కలసి గాజు గ్లాస్ లో చాయి తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని దుయ్యబట్టారు వైసీపీ ప్రభుత్వ విధి విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు.నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించి సైకో జగన్‌రెడ్డి పతనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్‌రెడ్డి బూటకపు బటన్ నొక్కుళ్లతో ఇంతకాలం కాలక్షేపం చేశాడని ఎద్దేవా చేశారు. ఇసుక, అక్రమ మైనింగ్, నాసిరకం మద్యం, భూ కబ్జాలు ఇలా అన్ని రంగాల్లో అవినీతి ఏరులై పారిందని ఆవేదన వ్యక్తం చేశారు.బటన్ నొక్కి, బొక్కుడు సంగతి చెప్పని జగన్‌ను ఓడించేందుకు రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు అనే బటన్‌ను నొక్కి వైసీపీని ఇంటికి సాగనంపేందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఏ విధంగా ఆదేశిస్తే అందుకు తగ్గట్లు నడుచుకుంటానని తనకు నందిగామ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అవకాశం ఇస్తే తన ఏంటో నిరూపించుకుంటానని అన్నారు. క్రమ శిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా జనసేన బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం, జనసేన ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వం యువతకు ఉద్యోగా లు,ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. 43 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు నిస్వార్థపరుడు, నిబద్ధత, నిజాయితీ కలిగి ప్రజాసేవే పరమావధిగా భావించే పవన్‌కల్యాణ్‌ల కలయికతో రాష్ట్రంలో మరో మూడున్నర నెలల్లో అద్భుతమైన పరిపాలన రాబోతుందని అన్నారు.వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎన్నికలు ఎంతో దూరం లేవని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల యుద్ధం ఎ ప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పుప్పాల వేణుగోపాల్,పెద్దినేడి హరి బాబు,కొఠారు దేవేంద్ర, కుసునూరు నరసింహరావు,వనపర్తి పద్మారావు,జక్రిపోతుల చంటి బాబు, సాయి హేమంత్,పెరుమాళ్ళ సురేష్ కంభంపాటి రమాదేవి జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై మెరుపు దాడి



కృత్తివెన్ను ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడిదిబ్బ గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్సై కే నాగరాజు ఆధ్వర్యంలో మెరుపు దాడి నిర్వహించారు. బుధవారం గుడిదిబ్బ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో అక్కడ చేరుకున్న నాగరాజు పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ 3600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వివరించారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాగోలు శివారు శ్రీనగర్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు గతంలో ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు వివరించటంతోపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ..జనసేన కలయికను ఆశీర్వదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జి పఠాన్ జిలానీ, బూత్ ఇన్చార్జి వీర్ల మధు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మేకా వెంకటేశ్వరరావు, షేక్ నబీ ఘోరి, మేడికొండ రవిబాబు, వేములపల్లి పసిబాబు, కొలుసు సుబ్బారావు, డొక్కు గంగాభవానీ, రమాదేవి పాల్గొన్నారు.

### ఫన్ సిట్టింగ్ ఏరియాలో

# హోమ్ థియేటర్‌ను నిర్మించండి

**ముఖ ద్వారంలో మరింతగా ఆకట్టుకునే లా గ్రీనరి ఉండాలని, అధికారులకు ఆదేశాలు**

**నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : రివర్ ఫ్రంట్ ప్లాజా పార్క్ లో ప్రజలకు మరింత ఆనందాన్ని కల్పించే హోమ్ థియేటర్ను ఫన్ సిట్టింగ్ ఏరియాలో నిర్మించాలని, ముఖ్యంగా ముఖద్వారం గ్రీనరీ తో ఆకట్టుకునే విధంగా ఉండాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణానది ఫేస్-2, రిటైనింగ్ వాల్ వెంబడి సుందరంగా, ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డీపీ స్టేషన్ వరకు 1.2 కి.మీ పొడవున సుమారు రూ.7.8 కోట్ల నగరపాలక సంస్థ ద్వార రూ.4.5 కోట్ల అర్బన్ గ్రీనరీ ద్వార నిర్మాణం జరుగుతున్న రివర్ ఫ్రంట్ బ్యూటిఫికేషన్ పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకు రావాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే ట్రీ కెనాఫి ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తుందని. ప్రజలను మరింత ఆకర్షించడానికి నిర్మాణం దశలో ఉన్న వాకింగ్ ట్రాక్, పాత్ వే, డిజైన్లు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసారు. ఫన్ సిట్టింగ్ ఏరియాలో హోమ్ థియేటర్ ను నిర్మించమని, ముఖ ద్వారంలో మరింతగా ఆకట్టుకునే లా గ్రీనరి ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పార్క్ నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు ఇచ్చారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



**గన్నవరం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాల కాలంగా అభివృద్ధిలో వెనుకబడిపోయిన గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గన్నవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గన్నవరం మండలం మెట్లపల్లి, కొత్తగూడెం, చిక్కవరం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన తమ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందించబోయే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పరిశ్రమలు మూతపడటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గన్నవరంలో మూతపడిన పరిశ్రమలను తెరిపించి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బ్రహ్మలింగయ్య చెరువును రూ.100 కోట్ల ఖర్చుతో రిజర్వాయర్ గా అభివృద్ధి చేసే పనులను అప్పట్లో సీఎం హోదాలో చంద్రబాబునాయుడు ప్రారంభించగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పనులు నిలిచిపోయాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రహ్మలింగయ్య చెరువు రిజర్వాయర్ గా అభివృద్ధి చేయటంతోపాటు ఈ ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని హామీల వర్షం కురిపించారు. గన్నవరం అంటే మట్టి, గ్రావిల్ మాఫియాకు అడ్డాగా మారిందని ఈ మాఫియాను అడ్డుకుంటామన్నారు. గన్నవరంలో పూర్వపు ప్రశాంతత నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడే సత్తా కేవలం చంద్రబాబు నాయుడు కి మాత్రమే ఉందన్నారు. అప్పులపాలయిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రాష్ట్ర విభజన వల్ల ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని 5 ఏళ్ళు అభివృద్ధి పరంగానూ, సంక్షేమ పథకాల అమలులోను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన సంగతిని గుర్తుచేశారు. మరో 70 రోజుల్లో ఎన్నికలు వస్తాయని ప్రజలందరూ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాస్తి వెంకటేశ్వరావు, ఆళ్ల గోపాలకృష్ణ, బోడపాటి రవికుమార్, జూపల్లి సురేష్, మండవ అన్వేష్, పరుచూరి నరేష్, జొన్నలగడ్డ సుధాకర్, శోభనాద్రి, పోతురాజు, కోటేశ్వరరావు, సత్యనారాయణ, రాంబాబు, అనిల్, ఖాలేషా, వీరపనేనిగూడెం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరావు, రాష్ట్ర రైతు సంగం ఉపాధ్యక్షుడు మండల మైనార్టీసెల్ అధ్యక్షులు అభ్యులాజ్ షేక్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి ఆటో కింద పడి చనిపోయిన చిన్నారి రిషిక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం మోటూరులో తండ్రి ఆటో కింద పడి మరణించిన నాలుగేళ్ల బాలుడు వరిగంజి రిషిక్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం రాత్రి పరామర్శించారు. కన్నీటి పర్యంతమవుతున్న రిషిక్ తండ్రి మురళి దంపతులను ఎమ్మెల్యే ఓదార్చి, మనోధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. అద్దె ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని మురళి ప్రస్తావించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొడాలి నాని రూ. 50 వేల సహాయాన్ని అందజేశారు. అభం శుభం తెలియని చిన్నారి రిషిక్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే నాని ఆవేదన వ్యక్తం చేశారు. బాధలో ఉన్న తమను పరామర్శించడమే కాకుండా, జీవనోపాధికి సహాయం అందించిన ఎమ్మెల్యే కొడాలి నానికు రిషిక్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. మోటూరు గ్రామ సర్పంచ్ కోరగంటి పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, మోటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా సురేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఇమ్మడి తాతాజీ, కోరగంటి పండు, స్థానిక కాలనీవాసులు రిషిక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## శతధిక వృద్ధ మహిళ మృతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శతధిక వృద్ధ మహిళ మృతి చెందినది. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి చెందిన మునిపల్లి సామ్రాజ్యం భర్త ద్వారకాచారి 100 సంవత్సరాల వయస్సు గల శతధిక వృద్ధ మహిళ మంగళవారం సాయంత్రం మృతి చెందినది. ఈమెకు 8 మంది సంతానం కాగా, నాలుగు తరాల వారసులను చూసి ఎటువంటి అనారోగ్యం లేకుండా కొడుకులు, కూతుర్లు, మనవల్లు, మునిమనువరాల్లు, కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో శోఖసముద్రంలో మునికి కన్నీటి పర్యాంతం అయ్యారు. సామ్రాజ్యం మృత దేహాన్ని గ్రామంలోని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## వలివర్తిపాడులో టీడీపీ బాబు ష్యురిటి భవిష్యత్ గ్యారెంటీ







**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మండలంలోని వలివర్తిపాడులో బాబు ష్యురిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికీ తిరిగి వచ్చేఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. గ్రామానికి వచ్చిన టీడీపీ – జనసేన నాయకులు, కార్యకర్తలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడివాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, గంటా బాలాజీ, పంద్రాజు సాంబయ్య, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, సయ్యద్ జబీన్, చిరంజీవి రెడ్డి, యార్లగడ్డ సుధారాణి, కాకరాల సురేష్, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు రాజేష్, బోల్లా కింగ్, వలివర్తిపాడు టిడిపి అధ్యక్షుడు రజినీకాంత్, అశోక్, మహేష్, క్రాంతి, వెంకటేశ్వరరావు, నత్తా కుమార్ రాజా సమ్మెట రామ్మోహన్, నాగరాజు, అనంత కుమార్, శ్రీకాంత్, వెంకయ్య, మోషే, రమణ, వర బాబు, శాలి ప్రసన్న, జనసేన పార్టీ నాయ కులు సెట్టి బాను, నవీన్, మనోజ్, మహేష్, రాజేష్, సునీల్ గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, జనసేన పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఐ. వీర్రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీ ఆదేశాలతో విధుల్లో చేరారు.

- మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :

## పోలీసులతో ఉద్యమాలను ఆపలేరు

### సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్సీపీ రెడ్డి




**గుడివాడ, మేజర్ న్యూస్ :** పోలీసులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్సీపీ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల ఎనిమిదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల ధర్నాకు యూనియన్ పిలుపివ్వడం జరిగింది. దీన్ని భగ్నం చేసేందుకు యూనియన్ నాయకులకు నోటీసులు ఇవ్వడం, ఇళ్ల వద్ద పోలీసులను కాపలా పెట్టడం ఉద్యమ హక్కులను హరించడమేనని ఆర్సీపీ రెడ్డి ధ్వజమెత్తారు. ఈవిషయమై సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ చర్యను ఖండించారు. ప్రజాస్వామ్య విలువలకు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా నిరంకుశత్వంతో అణిచివేయాలని పోలీసులను ప్రయోగించడం దుర్మార్గమన్నారు. ఎన్నికల్లో అనేక వాగ్దానాలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, వాగ్దానాలను అమలు చేయనప్పుడు అడగడానికి ఉద్యోగులు, కార్మికులు సిద్ధమైనప్పుడు పోలీసుల ద్వారా నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. ఆశ వర్కర్లు గత నాలుగు సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేస్తూ జీతం పెరిగినా, ఉద్యోగ భద్రత లేక ఉద్యోగ నిర్వహణలో చనిపోయిన ఎలాంటి నష్టపరిహారం గాని రక్షణగాని పెన్షన్ వంటి సౌకర్యాలు ఏమీ లేకపోయినా ఆశాలు ఆశగా ఎదురు చూస్తూ ఉన్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించినా ఆశాలు వారి హక్కులపై ఉద్యమం చేసితీరుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులను నులి పురుగుల నుండి కాపాడుకుందాం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** చిన్నారులను నులిపురుగుల నుండి కాపాడుకోవడానికి, జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరిలో నులిపురుగులు వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగిస్తూ, నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఒకటి నుండి 19 సంవత్సరాలు కలిగిన ప్రతి ఒక్క విద్యార్థికి ఫిబ్రవరి 9న ఆల్బెండజోల్ మాత్రను ఖచ్చితంగా చేరేటట్టు చూడాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యంది అని, కమిషనర్ స్వప్నిల్ అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కొత్త భవనంలో ఉన్న మీటింగ్ హాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ మాట్లాడుతూ ఎంఈఓ లు ప్రతి ఒక్క స్కూలు యాజమాన్యానికి పిల్లల నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు డైరీలో రాయడం ద్వారా కానీ వాట్సాప్ గ్రూప్ లో పెట్టడం ద్వారా కానీ సమాచారాన్ని తెలియపరచాలన్నారు. తల్లిదండ్రులకే కాకుండా విద్యార్థులలో కూడా నులిపిరుగుల వల్ల కలిగే రక్తహీనత, ఆకలి మందగించడం, తరచూ విరోచనాలు కావటం, బరువు తగ్గటం మొదలగు నష్టాలను వివరిస్తూ, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉదాహరణకి గోర్లు శుభ్రం చేసుకోవడం, కలుషిత ఆహారం తీసుకోకుండా ఉండటం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండ ఉండటం, ఆ ప్రదేశాలలో సంచరించకుండా ఉండటం లాంటివి చేయడం వల్ల నులిపురుగుల నుండి ఎటువంటి సమస్యలు తలెత్తవని విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు వాడే కామన్ బాత్రూమ్స్ వల్ల సమస్యలు వస్తుంటాయి కాబట్టి, ప్రతి ఒక్క విద్యార్థికి ఒకేసారి సింగిల్ షాట్ లో ఆల్బెండజోల్ మాత్రను వేయడం వలన నులిపురుగుల వల్ల కలుగు వ్యాధులను మనం అరికట్టవచ్చని, ప్రతి ఒక్క విద్యార్థికి తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రం వేసేటట్టు చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుల్లో ఉందని, అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) కె. శకుంతల, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. పి. రత్నావళి, ఎంఈవోలు, స్కూల్ సూపర్వైజర్లు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.